అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




## గూడ్స్ వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 257 శనివారం 03 జనవరి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## ఇక గిగ్ వర్కర్లకూ ఉద్యోగ భద్రత

దేశంలో కొత్త కార్మిక చట్టాలు...

- కొత్త కార్మిక చట్టాలపై ముసాయిదా నిబంధనలు విడుదల చేసిన కేంద్రం
- గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లకు తొలిసారిగా సామాజిక భద్రత కల్పన
- ప్రయోజనాల కోసం కనీస పని దినాల అర్హత నిబంధనలు వెల్లడి

దేశంలోని కార్మిక రంగంలో కీలక సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నాలుగు కొత్త కార్మిక చట్టాలకు (లేబర్ కోడ్స్) సంబంధించిన ముసాయిదా నిబంధనలను కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ఈ కొత్త విధానం ద్వారా తొలిసారిగా గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లను మిగతా 2లో...

## బీఆర్ఎస్ నాయకుల కళ్లలో..

# కడుపులో విషం

## మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

### అసెంబ్లీలో మూసీ అభివృద్ధిపై సిఎం రేవంత్ వివరణ

- గోదావరి జలాలతో నిరంతరంగా ప్రవాహం
- మూసీ పరివాహకరంలో నైట్ బజార్‌ల అభివృద్ధి
- నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం
- మూసీ పొడువునా ఎలిటెడ్ కారడార్ల నిర్మాణం
- అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు
- డిపిఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ
- కావాలనే మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు



**హైదరాబాద్,జనవరి2 (జర్నలిస్ట్ వార్త):** మూసీ పునరుజ్జీవనంతో హైదారబాద్ ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ పొడువునా గోదావరి నీటిని పారించి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామని అన్నారు. మిగతా 2లో...


## నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ



### సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం

- గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం
- కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం
- పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం

**న్యూఢిల్లీజనవరి2 (జర్నలిస్ట్ వార్త):** )తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిపై చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. మిగతా 2లో...



## నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

### టిటిడి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**అమరావతిజనవరి2 (జర్నలిస్ట్ వార్త):** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, మిగతా 2లో...

## మూసీ కంటే సీఎం మాటల కంపే ఎక్కువ

- ముందు ముఖ్యమంత్రి నోరు ప్రక్షాళన చేయాలి
- స్పీకర్‌ది ఏకపక్ష వైఖరి, ప్రభుత్వానిది అప్రజాస్వామిక ధోరణి
- : బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు



**హైదరాబాదజనవరి2 (జర్నలిస్ట్ వార్త):** మూసీ కంపు కంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటల కంపే ఎక్కువగా ఉన్నదని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మూసీ ప్రక్షాళన కాదనీ, ముందు సీఎం నోరు ప్రక్షాళన చేసుకోవాలని ఆయన హితవు పలికారు. అసెంబ్లీలో స్పీకర్ ఏకపక్ష వైఖరి, ప్రభుత్వ అప్రజాస్వామిక ధోరణికి నిరసనగా ఈ దఫా అసెంబ్లీ సమావేశాలను బీఆర్ఎస్ పార్టీ బహిష్కరిస్తోందని ప్రకటించారు.

## పెట్టుబడుల సాధనలో ముందంజలో ఆంధ్ర

### బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికపై లోకేశ్ పోస్ట్



**అమరావతిజనవరి2 (జర్నలిస్ట్ వార్త):** పెట్టుబడుల సాధనలో దేశంలోనే ఆంధప్రదేశ్ రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలిచిందని బ్యాంక్ ఆఫ్ బరోడా తాజా నివేదికలో వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పోస్ట్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకెళ్తుందని అంటూ ఈ విషయాన్ని లోకేశ్ పంచుకున్నారు. 2025- 2026 ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రకటించిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఆంధప్రదేశ్ ఆకర్షించిందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. 13.1 శాతంతో ఒరిస్సా, 12.8 శాతంతో మహారాష్ట్రలకు రెండు, మూడు స్థానాలు వచ్చాయని వెల్లడించారు. మిగతా 2లో...

## అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ

### నేడు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

బిఎసి నిర్ణయాలకు విరుద్ధంగా సమావేశాల నిర్వహణ

మీడియాతో హరీష్ రావు వెల్లడి



**హైదరాబాద్,జనవరి2 (జర్నలిస్ట్ వార్త):** అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు, స్పీకర్ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. శాసనసభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం గన్‌పార్క్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హరీశ్‌రావు నిరసన తెలిపారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటకు వచ్చాం. మిగతా 2లో...

## నదీ జలాలపై కేసీఆర్ మాట్లాడాలి

### హరీశ్‌రావుకు అప్పగిస్తే అంతా మ్యాచ్ ఫిక్సింగే


- బిడ్డగా చెబుతున్నా నాన్న అసెంబ్లీకి రావాలి
- కౌన్సిల్‌లో రాజీనామా కారణాలు వివరిస్తా : కల్వకుంట్ల కవిత




హైదరాబాద్: నదీ జలాల అంశంపై అసెంబ్లీలో బీఆర్ఎస్ పక్షానా ఆ పార్టీ అధినేత కేసీఆర్ మాట్లాడితేనే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్‌లో బబుల్ షటర్ హరీశ్‌రావును డిప్యూటీ ఫ్లోర్ లీడర్ చేశారనీ,

## ఇరాన్ ఆర్థిక సంక్షోభం...


- ఇరాన్‌లో నిరసనకారుల పట్ల భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ ఆగ్రహం
- శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దన్న ట్రంప్
- వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరిక
- ట్రంప్ జోక్యంపై తీవ్రంగా స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ సీనియర్ సలహాదారు



## 'గ్రేటర్'లో 27 మున్సిపాల్టీలు విలీనం

### -రెండు ప్రయివేటు యూనివర్సిటీలకు అనుమతి

### గూడ్స్ వాహనాలకు జీవితకాలానికి పన్నుపలు బిల్లులకు శాసనసభ, శాసనమండలి ఆమోదం



**హైదరాబాద్జనవరి2 (జర్నలిస్ట్ వార్త):** వివిధ శాఖలకు సంబంధించిన పలు బిల్లులను శాసనసభ, శాసనమండలి ఆమోదించింది. మున్సిపల్ విద్యా, రవాణా, పంచాయతీ, ఎక్సైజ్ శాఖలకు సంబంధించిన చట్టాలకు పలు సవరణలను ప్రతిపాదిస్తూ ఆయా శాఖల మంత్రులు శాసనసభలో బిల్లులను ప్రవేశపెట్టారు. శుక్రవారం అసెంబ్లీలో పలు బిల్లులపై చర్చ జరిగింది. ముఖ్యమంత్రి తరుపున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మున్సిపల్ చట్టానికి సవరణలు ప్రతిపాదించారు. తెలంగాణ ప్రయివేటు విశ్వవిద్యాలయ బిల్లుకు మంత్రి దామోదర రాజనర్సింహ, రవాణా చట్టానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సవరణలు ప్రతిపాదించారు. వీటిపై బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు అభ్యంతరాలను లేవనెత్తారు. ఎంఐఎం నేత అక్బరుద్దీన్ మున్సిపాల్టీల విలీనం, సిబ్బంది కొరతపై ప్రధానంగా ప్రస్తావించారు. గ్రేటర్‌లో విలీనం వల్ల పేదలు, మధ్యతగరతి వర్గాలపై పన్ను భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కల్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

# ఇక గిగ్ వర్కర్లకూ ఉద్యోగ భద్రత

(మొదటి పేజీ తరువాయి)

(ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ, క్యాబ్ డ్రైవర్లు వంటివారు) కూడా సామాజిక భద్రత పరిధిలోకి తీసుకువస్తున్నారు. వారికి కనీస వేతనం, ఆరోగ్యం, వృత్తి భద్రత వంటి ప్రయోజనాలు అందనున్నాయి. ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త చట్టాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ముసాయిదా నిబంధనల ప్రకారం.. ఈ ప్రయోజనాలు పొందాలంటే గిగ్ వర్కర్లు కొన్ని షరతులను పాటించాల్సి ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒకే సంస్థ (అగ్రిగేటర్)తో కనీసం 90 రోజులు పనిచేసిన వారు సామాజిక భద్రత పథకాలకు అర్హులవుతారు. ఒకటి కంటే ఎక్కువ సంస్థలతో పనిచేసే వారికి ఈ పరిమితిని 120 రోజులుగా నిర్ణయించారు. ఒకే రోజులో ఒక వర్కర్ వేర్వేరు సంస్థల కోసం పనిచేస్తే, ఆ పనిదినాలను వేర్వేరుగా లెక్కిస్తారు. ఉదాహరణకు ఒకే రోజు ముగ్గురు అగ్రిగేటర్లతో పనిచేస్తే, దానిని మూడు పని దినాలుగా పరిగణిస్తారు.ఈ కొత్త చట్టాల ద్వారా మరికొన్ని ముఖ్యమైన మార్పులు కూడా రానున్నాయి. ఇకపై అన్ని రంగాల ఉద్యోగులకు యాజమాన్యాలు తప్పనిసరిగా నియామక పత్రాలు (అపాయింట్‌మెంట్ లెటర్లు) ఇవ్వాల్సి ఉంటుంది. దీనివల్ల ఉద్యోగ భద్రత, పారదర్శకత పెరుగుతాయి. అలాగే ఇప్పటివరకు కొన్ని నిర్దిష్ట పరిశ్రమలకే పరిమితమైన కనీస వేతనం, ఇకపై అన్ని రంగాల కార్మికులకు చట్టబద్ధంగా వర్తిస్తుంది.అధిక వేతనాలు, మెరుగైన పని పరిస్థితులు కోరుతూ గిగ్ వర్కర్లు సమ్మెకు దిగడానికి ఒక రోజు ముందు, అంటే 2025 డిసెంబర్ 30న ఈ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల కావడం గమనార్హం. ప్రస్తుతం ఈ ముసాయిదాపై భాగస్వామ్య పక్షాల నుంచి కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాలను స్వీకరిస్తోంది.

# నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం.ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది.ఈ కమిటీని నోట్గి÷ చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

# మూసీ కంటే సీఎం మాటల కంపే ఎక్కువ

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం స్పీకర్ ఏకపక్షంగా సభను నడుపుతున్న తీరుకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్రజాస్వామిక, అసభ్యకర ప్రవర్తనకు తీరుకు నిరసనగా అసెంబ్లీలో బీఆర్‌ఎస్ సభ్యులు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. గన్‌పార్క్ వద్ద బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ శాసనసభ నడుస్తున్న తీరు ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధంగా ఉందన్నారు. బీఏసీ సమావేశానికి తమను గంటన్నర సేపు ఆపి అవమానించారని చెప్పారు. సభను ఏడు రోజుల పాటు నడపాలనీ, ఆ తర్వాత మళ్లీ సమావేశమై తదుపరి షెడ్యూల్ నిర్ణయించాలని స్పష్టంగా అనుకున్నామని గుర్తు చేశారు. కానీ సభలో ప్రవేశపెట్టిన మినిట్స్‌లో మాత్రం సభ ఎన్ని రోజులు నడపాలనేది స్పీకర్ నిర్ణయానికే వదిలేస్తున్నామని తప్పుడు సమాచారం పొందుపరిచారని వివరించారు. స్పీకర్ సభను కస్టోడియన్‌లా కాకుండా, ఏకపక్షంగా నడుపుతున్నారని అన్నారు.మోడీని రాహుల్ విమర్శించడం లేదా?అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షంగా తమ బాధ్యత అని హరీశ్‌రావు చెప్పారు. ప్రశ్నోత్తరాల్లో 10 ప్రశ్నలుంటే, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తమ మైక్ కట్ చేశారని అన్నారు. పార్లమెంట్‌లో ప్రధాని మోడీని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించడంలేదా? ఇక్కడ తాము సీఎంను ప్రశ్నిస్తే మైక్ ఎందుకు ఆపేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని విమర్శించొద్దని స్పీకర్ తమకు చెప్పడం ఎక్కడి పద్ధతని అడిగారు. ప్రతిపక్షం మాట్లాడకూడదంటే అసలు సభ ఎందుకనీ, తమను ఎందుకు పిలిచినట్టని అన్నారు. సభలో సీఎం రేవంత్‌రెడ్డి బాడీ షేమింగ్ చేస్తూ మాట్లాడుతున్నారనీ, ముఖ్యమంత్రిలా కాకుండా వీధిరౌడీలా ప్రవర్తిస్తున్నారని చెప్పారు.

# అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్య విలువలకు అధికార పక్షం పూర్తిగా తిలోదకాలు ఇచ్చింది. బీఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా సభ నిర్వహిస్తున్నారు. సభను సీఎం రేవంత్ బూతుల మయం చేశారు. ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా మాకు అవకాశం ఇవ్వలేదు. సీఎంను విమర్శించవద్దని స్పీకర్ అంటే ఎలా? ప్రధానిని రాహుల్‌గాంధీ విమర్శించడం లేదా? మూసీ కంటే ముందు సీఎం నోరు ప్రక్షాళన చేయాలి. అసెంబ్లీని గాంధీభవన్, సీఎల్పీ సమావేశంలా రేవంత్ మారుస్తున్నారు. మేం ప్రశ్నిస్తే అడ్డగోలుగా చిల్లర మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. ఈ క్రమంలో నేటి అసెంబ్లీ సమావేశాన్ని బహిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రేపటి సభకు హాజరు కావొద్దని పేర్కొన్నారు. శనివారం ఉదయం తెలంగాణ భవన్ లో కృష్ణా నదీ జలాలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. బీఏసీలో మాట్లాడిన మాటలు, తీసుకున్న నిర్ణయాలు వేరు అసెంబ్లీలో పెట్టినవి వేరు.. బీఏసీలో తీసుకున్న నిర్ణయాలు పెట్టకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మూసీకి సంబంధించి కొన్ని ప్రశ్నలను సభలో సందించాం.. వాటిపై సమాధానాలు ఇవ్వకుండా సీఎం మాట్లాడుతున్నారు.. అసెంబ్లీని సీఎం బూతులమయం చేశాడని ఎద్దేవా చేశారు. ఇలా మాట్లాడిన స్పీకర్ ఆయనకి అడ్డు చెప్పలేదు.. బీఆర్ఎస్ కి సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోతే ఇక సభకు ఎందుకు రావాలని హరీష్ రావు ప్రశ్నించారు. మల్లన్న సాగర్ నుంచే నీరు తెస్తున్నారా అని అడిగాం.. మూసీ ప్రక్షాళనకు నడుము బిగించిందే బీఆర్ఎస్.. బాడీ షేమింగ్ కు ముఖ్యమంత్రి పాల్పడుతున్నారు.. రౌడీషీటర్స్ ఇంకా మంచిగా మాట్లాడుతారని హరీష్ రావు అన్నారు. ఇక, కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. మైక్ ఇవ్వకుండా శాసనసభలో కూర్చోవడం వేస్ట్.. స్పీకర్ పక్షపాత వైఖరికి నిరసనగా ఈ సెషన్ ను బీఆర్ఎస్ పార్టీ బహిష్కరిస్తుంది.. సభలో అందరికీ సమాన హక్కులు ఉండాలి.. సీఎం అడ్డగోలుగా మాట్లాడితే స్పీకర్ అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు.

## పెట్టుబడుల సాధనలో ముందంజలో ఆంధ్ర

(మొదటి పేజీ తరువాయి)

దేశం మొత్తం పెట్టుబడుల్లో 51.2 శాతం ఈ మూడు రాష్ట్రాలు సాధించాయని వివరించారు. దేశవ్యాప్తంగా పెట్టుబడి ప్రకటనలు 26.6 లక్షల కోట్లు అని ఈ నివేదికలో పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా 11.5 శాతం వృద్ధి సాధించిందని చెప్పుకొచ్చారు. వేగవంతమైన నిర్ణయాలు, స్థిరమైన విధానాలే ఏపీ విజయానికి కారణమని తెలిపారు. పోర్టులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్, ఎనర్జీ, డిజిటల్ మౌలిక వసతులపై ఏపీ దృష్టి సారించిందని పేర్కొన్నారు. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మొబిలిటీ రంగాల్లో ఏపీకి భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. దేశంలోనే పెట్టుబడులకు కేంద్ర బిందువుగా ఏపీ మారిందని చెప్పుకొచ్చారు. కనెక్టివిటీ, ఫ్రెండ్లీ పాలసీలు కలిగి ఉండటంతోనే ఏపీ తొలి ఎంపికగా మారిందని వెల్లడించారు. భారతదేశ పారిశ్రామిక అభివృద్ధికి ఏపీ రథసారధి అంటూ ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## నదీ జలాలపై కేసీఆర్ మాట్లాడాలి

జలాలపై ఆయన చేత మాట్లాడిస్తే అంతా మ్యాచ్ ఫిక్సింగ్ అవుతుందని హెచ్చరించారు. ఇప్పటికే హరీశ్‌రావు సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారని ఆమె ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్టులో ప్యాకేజ్‌ను హరీశ్‌రావు అమ్ముకున్నారని ఆరోపించారు. తన తండ్రి కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని ఆమె ఆకాంక్షించారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే బీఆర్ఎస్‌ను ఆ దేవుడు కూడా కాపాడలేడని వ్యాఖ్యానించారు. గతేడాది సెప్టెంబర్ 3న కవిత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినప్పటికీ ఆ రాజీనామాను శాసనమండలి చైర్మెన్ ఇప్పటికీ ఆమోదించలేదు.ఈ నేపథ్యంలో శుక్రవారం కవిత శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో భేటీ అయ్యారు. తాను రాజీనామా చేసేందుకు దారి తీసిన కారణాలను చెప్పుకునేందుకు కౌన్సిల్ లో తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం ఆమె మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ తన కోరికను మన్నించి జనవరి 5 లేదా 6వ తేదీల్లో ఒక రోజు హౌస్‌లో మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తానని చైర్మెన్ మాటిచ్చినట్టు తెలిపారు. తన రాజీనామాను ఆమోదించాలని చైర్మెన్‌ను కోరినట్టు స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి తన భాషను మార్చుకోవాలని కవిత సూచించారు. ప్రతిపక్ష నాయకులను తీవ్రవాదులతో పోల్చుతారా? అంటూ ప్రశ్నించారు. 12 సంవత్సరాల్లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు పారలేదని స్పష్టం చేశారు. జూరాల నుంచి శ్రీశైలంకు ఇన్‌టేక్ పాయింట్ ఎందుకు మార్చారో కేసీఆర్ మాత్రమే చెప్పగలరన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న మాటలు ఆయన స్థాయికి తగ్గట్టుగా లేవని తప్పుపట్టారు.ముఖ్యమంత్రి తన తండ్రి కేసీఆర్‌పై చేసిన విమర్శలకు తన రక్తం మరుగుతోందని చెప్పారు. కేసీఆర్ ఉద్యమ ఫలితంగానే తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. అంతటి స్థాయి కలిగిన కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని కొట్టిపారేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు చట్టపరమైన చిక్కులున్నాయని కాంగ్రెస్ సర్కారు సాకులు చెబుతోందనీ, అయితే బీమా, నెట్టంపాడు, సుందిళ్ల, కల్వకుర్తికి ఏమైంది? కల్వకుర్తిలో రెండు మోటార్ల రిపేర్‌కు ఎందుకు నిధులు ఇవ్వడం లేదు? అని ఆమె ప్రశ్నించారు. బీమా, నెట్టంపాడులో సగం సామర్థ్యం మేర కూడా నీళ్లు లేవని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఇన్‌టెక్ సోర్స్‌ను మార్చాలని ఆమె డిమాండ్ చేశారు. 27 వేల ఎకరాలు భూసేకరణ చేసి ఒక్క కాలువ నిర్మించకుండా, డిప్యూటీ సీఎం 12 వేల ఫైళ్లను పెండింగ్‌లో పెట్టుకున్నారని ఆమె దుయ్యబట్టారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి బలమైన ప్రజాశక్తిగా పోటీలో ఉంటుందని కవిత ప్రకటించారు.

# 'గ్రేటర్'లో 27 మున్సిపాల్టీలు విలీనం

ఇంద్రేష్, ఐవోలు గ్రామాలను గ్రేటర్‌లో కలపాలంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కోరారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అస్థిత్వాన్ని దెబ్బతీయకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ విలీనమవుతున్న మున్సిపాల్టీల్లో అదనపు పన్నుల భారం ఉండబోదని భరోసా ఇచ్చారు. దీని వల్ల సమర్థవంతమైన పౌర సేవలు అందుతాయని తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్‌ను సమగ్ర ప్రణాళికలతో అభివృద్ధి చేస్తామన్నారు. మౌలిక సదుపాయాలు, పౌరసేవల్లో అసమగ్రత ఉందనీ, ఈ చట్టం ద్వారా వాటిని సరి చేస్తామన్నారు. సుస్థిర అభివృద్ధి, సమగ్ర పట్టణాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని వివరించారు. మున్సిపాల్టీలపై వివిధ స్థాయిల్లో ప్రజల అభిప్రాయాలను తీసుకున్నట్టు తెలిపారు. విలీన ప్రక్రియతో గ్రామాల్లో ఉపాధి కోల్పోతున్నారనీ, ఈ రాష్ట్రంలో పేదలకు ఎలాంటి సాయం చేస్తున్నారంటూ బీజేపీ సభ్యులు పాల్వాయి హరీశ్‌బాబు ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్‌బాబు తీవ్రంగా ఆక్షేపించారు. ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బీజేపీకి ఈ చట్టం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును వ్యతిరేకిస్తున్నాం :కూనంనేనివైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రతిపాదించిన తెలంగాణ ప్రయివేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటు బిల్లును తమ పార్టీ వ్యతిరేకిస్తున్నదని సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయకుండా ప్రయివేటుకు ఊతం ఇవ్వడం సరైందికాదన్నారు. విద్యారంగంలోకి ప్రయివేటు సంస్థలను ఆహ్వానించడమేంటని ప్రశ్నించారు. ఈ బిల్లును ప్రవేశ పెట్టడమంటే, పేదలను విద్యకు దూరం చేయడమేనని అన్నారు. అనేక దేశాల్లో విద్య, వైద్య రంగాలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని గుర్తుచేశారు. బీజేపీ సభ్యులు హరీశ్‌బాబు మాట్లాడుతూ ప్రయివేటు విశ్వవిద్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు ఉంటాయా? ఫీజు రీయింబర్స్ మెంట్, ఫీజు రాయితీలు ఉంటా యా? అని ప్రశ్నించారు.

## ఇరాన్ ఆర్థిక సంక్షోభం...

### ఇరాన్‌లో నిరసనకారుల పట్ల భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ ఆగ్రహం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌లో నిరసనకారులపై అక్కడి భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దని, అలాంటి వారిని అమెరికా కాపాడుతుందని అన్నారు.శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు. అమెరికా అన్నింటికీ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సీనియర్ సలహాదారుడు అలీ లారిజాని తిప్పికొట్టారు. ఈ వ్యవహారంలో అమెరికా జోక్యం అవసరం లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. అమెరికా జోక్యం చేసుకుంటే ఆ ప్రాంతమంతా ఘర్షణలకు దారితీస్తుందని వ్యాఖ్యానించారు. తమ జాతీయ భద్రత రెడ్ లైన్ వంటిదని, దీనిని పరీక్షించాలనుకోవడం సాహసమే అవుతుందని అన్నారు.దేశంలో ధరలు పెరగడంతో పాటు కరెన్సీ విలువ పడిపోయింది. ఇరాన్ ఆర్థిక పరిస్థితి క్షీణించింది. దీంతో దేశంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాల్లో నిరసనకారులు పోలీసుల కార్లకు నిప్పంటించారు. పలు ప్రాంతాల్లో భద్రతా దళాలు కాల్పులు జరపడంతో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు.

# మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

నిజాం ఎంతో ముందుచూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరగిని చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సిఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్‌స్టలెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ

విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఆలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చి నిర్మిస్తామని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే మూడు నెలల్లో అంచనాలు ఫైనల్ చేస్తామని ప్రకటించారు. ఏడీబీ బ్యాంకు రూ.4,100 కోట్ల రుణం ఇస్తుందన్నారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డిపిఆర్ పూర్తయ్యాక అసెంబ్లీలో చర్చిస్తామని, సభ్యుల సూచనలు కూడా స్వీకరిస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పాలని సూచించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. తాము మంచి పని చేయాలనుకుంటున్నాం? మీ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటామని గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

------

# బస్ ప్రమాదం లో గాయపడిన విద్యార్థులను తిరువూరు ఆస్పత్రి కి వెళ్ళి పరామర్శించిన సత్తుపల్లి ఎంఎల్ఏ మట్టా రాగ మాయి దయానంద్





**సత్తుపల్లి/జనవరి2(జర్నలిస్ట్ వార్త):** గణేష్ పాడు కాలవ వద్ద బోల్తా పడిన స్కూల్ బస్ ప్రమాదంలో గాయపడిన విద్యార్థిని విద్యార్థులను తిరువూరు హాస్పటల్ లో పరామర్శించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ . తిరువూరు వెళ్లి హాస్పటల్ లో చికిత్స పొందుతూ న్న చిన్నారుల ఆరోగ్య పరిస్తితులను వైద్యుల ను అడిగితెలుకున్నారు. స్వయంగా చిన్నారులతో మాట్లాడి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తల్లిదండ్రులతో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడి ధైర్యం చెప్పారు. బస్ ప్రమాద ప్రాంతాన్ని సందర్శించిన ఎంఎల్ఏ మట్టా రాగమయి దయానంద్ . బస్ ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిపాలించి ప్రమాద తీవ్రత చూసి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# స్కూల్ బస్సు ప్రమాదం అత్యంత దురదృష్టకరం

## మాజీ ఎమ్మెల్యేసండ్ర వెంకట వీరయ్య,



**సత్తుపల్లి/జనవరి2(జర్నలిస్ట్ వార్త):** వేంసూరు మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన శ్రీ వివేకానంద పాఠశాల బస్సు, 107 మంది విద్యార్థులతో ప్రయాణిస్తుండగా కాలువలో బోల్తా పడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ ప్రమాదంలో 20 మంది విద్యార్థులు గాయాలపాలవడం బాధాకరం. గాయపడిన చిన్నారులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేశామని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుమన్నారు.డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం ప్రమాదానికి కారణమై ఉండవచ్చని అనేది అత్యంత నిర్లక్ష్యానికి నిదర్శనం. కాలువలో నీళ్లు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని అదే కాలువలో నీరు ఉంటే పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని, ఈ ప్రమాద తీవ్రత అందరినీ కలచివేస్తోంది అన్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా రవాణా శాఖ అధికారులు ఇకనైనా కళ్ళు తెరుచుకొని, స్కూల్ బస్సుల తనిఖీలను కఠినంగా నిర్వహించాలన్నారు చిన్నారుల జీవితాలతో చెలగాటం ఆడే నిర్లక్ష్యానికి ఇకపై తావు ఉండకూడదనీ విద్యార్థుల భద్రతే మొదటి ప్రాధాన్యం మని స్పష్టం చేస్తారు.

# గణపురంలో అయ్యప్ప మహా పడిపూజ





**గణపురం /జనవరి2(జర్నలిస్ట్ వార్త);** గణపురం మండల కేంద్రంలోని దూలం పవన్ కుమార్–పల్లవి,కిరణ్–సౌమ్య దంపతుల ఆధ్వర్యంలో వారి స్వగృహంలో శుక్రవారం ఘనంగా అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు పాల్గొని పెద్ద ఎత్తున అయ్యప్ప నామ స్మరణతో మారుమోగించారు. అయ్యప్ప స్వామి మహా పూజ పడి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ట్రైని డిప్యూటీ కలెక్టర్ గండ్ర నవీన్ రెడ్డి, భూపాలపల్లి తాహసిల్దార్ శ్రీనివాస్, డిపిఆర్ఓ శ్రీనివాస్, ఇండస్ట్రియల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి, జి పి ఓ లు కృష్ణమూర్తి, శ్రీనివాస్ గురు స్వాములు కార్తీక్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహం ధ్వంసం చేసిన ద్రోహుల్లారా ఖబర్దార్

## -బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**రాయపర్తి/జనవరి 2(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని బంధన పల్లి గ్రామంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు నిపంట్టించారు.శుక్రవారం ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ బీజేపీ నాయకులతో కలిసి పశిలించారు.అనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్, హిందూ స్వరాజ్యం కోసం మొగలాయిల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన చత్రపతి శివాజీ మహారాజ్ 100 కోట్ల భారతీయుల ఆరాధ్య దైవం అన్నారు.శివాజీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలి.రాజకీయ బేషజాలకు పోయి నిందితులను తప్పిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. పోలీసులు, ప్రభుత్వం నిందితులపై చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ నుండి శివాజీ స్ఫూర్తితో గెరిల్లా యుద్ధం చేయాల్సి వస్తుందని అన్నారు. బంధన పల్లి ప్రశాంతంగా ఉండాలంటే తక్షణమే చత్రపతి శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.లేదంటే హిందూ సంఘాల నేతలు చట్టాన్ని అతిక్రమించాల్సి వస్తుందని,హిందువుల ఆగ్రహానికి



గురికాకుండా ఉండాలి అంటే రాయపర్తి పోలీసులు తక్షణమే నిందితులకు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. భారతీయుల్లో స్వతంత్ర కాంక్షను రగిలించిన హిందూ వీర సింహం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకరం.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి హిందూ దేవాలయాల పైన హిందూ వీరుల విగ్రహాల పైన దాడులు జరుగుతున్నాయన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెబుతామని,వచ్చేది బిజెపి ప్రభుత్వమే తర్వాత తప్పక వీటన్నిటి పైన చర్యలు ఉంటాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని అన్నారు హిందువులు లక్ష్యంగా అనేక దాడులు జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు.శివాజీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితుల వెనుక ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, మాచర్ల దీన్ దయాళ్, గడల కుమార్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రవణ్, బీజేపీ జిల్లా నాయకులు వడ్లకొండ రవి,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నోముల రతన్, శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిజెపి జిల్లా నాయకులు చింతం రాజు, వంచనగిరి రాజ్ కుమార్, మామిడాల సతీష్, బొడకుంట్ల శివశంకర్, వడ్లకొండ రవి, బీజేవైఎం నాయకులు గణేష్, సందీప్, సుమన్, మహంత్ మరియు శివాజి చత్రపతి విగ్రహ కమిటీ సభ్యులు, గ్రామ యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం

## -హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి -వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్

**వైరా/జనవరి2(జర్నలిస్ట్ వార్త):** సమాజంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ. వరప్రసాద్ పేర్కొన్నారు.37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా వైరా రవాణా శాఖ కార్యాలయంలో వచ్చిన వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ. రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అనంతరం దివ్య చక్ర వాహానాలపై. కార్లలో వివిధ వాహనాలలో వెళ్తున్న డ్రైవర్లకు అధికారులు క్షేమంగా వెళ్లాలని సూచించారు.




ప్రయాణాలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులను. బాధ్యతలను గుర్తుంచుకోవాలని జాగ్రత్తగా నడపాలన్నారు. మానవ తప్పిదాలు వల్లే అధిక ప్రమాదాలుజరుగుతున్నాయని యువత రోడ్డు భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా వాహనదారులకు సీటు బెల్టు పై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి, లైసెన్స్ హోల్డర్స్ కు జాతీయ



రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అధికారులు వైరా,వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎన్ఫోర్స్మెంట్ ఖమ్మం,), ఎల్. రాజశేఖర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, కె స్పార్టకస్,(ట్రైని )కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డు ఆలీ, సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి,వీరేందర్, వైరా యూనిట్ కార్యాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పవర్ పాయింట్ ప్రెజెంట్ లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు







**భద్రాద్రి కొత్తగూడెం/జనవరి 2(జర్నలిస్ట్ వార్త):** ప్రజాభవన్లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కీలక జరిగిన 'నీళ్లు– నిజాలు' అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కృష్ణ–గోదావరి నదీజలాల నీటి కేటాయింపులు, బీఆర్ఎస్ ఆరోపణలపై చర్చ జరిగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,కార్పొరేషన్ చైర్మన్లతో పాటు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నాగా సీతారాములు మాట్లాడుతు 2014 నుంచి నేటి వరకు కృష్ణా– గోదావరి నదిలో నీటి కేటాయింపులు, బీఆర్ఎ ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన ఒప్పందాలపై సీఎం అవగాహన కల్పించారని, పంచాయతీ ఎన్నికల ఫలితాలు, రెండేళ్ల ప్రభుత్వ పనితీరుని అడిగి తెలుసుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఓసీల హక్కుల కోసం వరంగల్‌లో లక్షల గర్జనకు పిలుపు

## పెద్ద పెండ్యాలలో ఓసీ జేఏసీ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



**హనుమకొండ బ్యూరో ధర్మసాగర్ /జనవరి2 (జర్నలిస్ట్ వార్త);** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఓసీ జేఏసీ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు బొల్లేడ్ల ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు తోకల జయపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి సహా రిజర్వేషన్ పొందని సామాజిక వర్గాలు ఎన్నో సంవత్సరాలుగా సాగించిన పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం అగ్రకులాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా రెండేళ్ల పాటు కాలయాపన చేసిందని తీవ్రంగా విమర్శించారు.రిజర్వేషన్ల అంశంపై కొందరు దుష్ప్రచారం చేస్తూ అసభ్య పదజాలంతో మాట్లాడటం ఖండనీయమని పేర్కొన్నారు. ఓసీలపై జరుగుతున్న ఈ అవమానాలను ఇకపై సహించేది లేదని, ఓసీ వర్గాలన్నీ ఐక్యంగా నిలబడి న్యాయమైన హక్కుల సాధన కోసం ఉద్యమ బాట పట్టాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా, పోరాటాల గడ్డగా పేరుగాంచిన వరంగల్‌లో జనవరి 11, 2026 ఆదివారం సాయంత్రం 3 గంటలకు హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో లక్ష మందితో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ఓసీ బంధువులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.సభలో ప్రధానంగా ఓసీ వర్గాల న్యాయమైన డిమాండ్స్‌ను ముందుంచనున్నట్లు తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసీ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఓసీ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్‌కు షరతులు లేకుండా ఐదు సంవత్సరాల కాలపరిమితి కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఓసీ వీడబ్ల్యూసీ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల్లో వయోపరిమితి పెంచాలని, ఓసీ ఈడబ్ల్యూఎస్ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.ఇదే విధంగా ఓసీ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్‌కు ఆదాయ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని, ఓసీ ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు టెట్ వ్రాత పరీక్ష అర్హతను 90 మార్కుల నుంచి 70 మార్కులకు తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ఓసీ వీడబ్ల్యూసీ వర్గాలకు కూడా వర్తింప చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట నాగరాజు, గ్రామ రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆగయ్య యాదవ్ మృతికి నివాళులు బీఆర్ఎస్ నేత కురుసపెల్లి రమేష్ పరామర్శ



**హనుమకొండ బ్యూరో, ధర్మసాగర్/జనవరి 2 (జర్నలిస్ట్ వార్త):**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన మండల ఆగయ్య యాదవ్ మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ నేపథ్యంలో ధర్మసాగర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కురుసపెల్లి రమేష్ మృతుడి పార్థివ దేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన శోకసంతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆగయ్య యాదవ్ మృతి తీరని లోటని పేర్కొంటూ, కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామంలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కురుసపెల్లి రఘు, గ్రామశాఖ కార్యదర్శి కురుసపెల్లి మల్లయ్య (మాజీ వార్డు సభ్యుడు), నాలుగో వార్డు సభ్యుడు సుక్కసాంబరాజు తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు.

# కాలువ లోకి దూసుకెళ్లి బోల్తా పడిన స్కూల్ బస్

## విద్యార్థులకు గాయాలు ఆస్పత్రి కి తరలింపు





**వేంసూరు/జనవరి2(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మొద్దులగూడెం గ్రామం లో ఉన్న వివేకానంద స్కూల్ బస్సు పిల్లలను ఎక్కించుకుని వెళ్తుండగా గణేష్ పాడు ఎన్ ఎస్ పి కాలువ దగ్గర అదుపు తప్పి బోల్తా పడింది పిల్లలను పరిమితి కి మించి బస్ లో ఎక్కించుకున్నట్లు సమాచారం.బస్ డ్రైవర్ మద్యం తాగి బస్సు నడపటం తో అదుపు తప్పి జరిగిన ప్రమాదం గా భావిస్తున్న స్థానికులు తెలుపుతున్నారు.

**పరారీ లో ఉన్న బస్సు డ్రైవర్ పోలీసులకు సమాచారం ఇచ్చిన గణేష్ పాడు ప్రజలు..**

ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని మొద్దులుగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాల శ్రీ వివేకానంద విద్యాలయం కు చెందిన స్కూల్ బస్సు శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు బోల్తా పడింది. గణేష్పాడుసుబ్బాయిగూడెం గ్రామాల మధ్య ఉన్న ఎన్ఎస్పి పంట కాలవలోకి బస్సు ఒరిగిపోయింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో సుమారు 60 మంది విద్యార్థులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో సుమారు 20 మంది విద్యార్థులకు గాయాలు అయినట్లు సమాచారం. గాయపడిన వారిని 108 అంబులెన్స్ సిబ్బంది వేంసూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు. బస్సు డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపడం వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్లు బస్సులో ఉన్న విద్యార్థులు ఆరోపిస్తున్నారు. స్థానికులు కూడా అదే విషయం తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ పరారు అయినట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# దమ్మపేట కి ఎమ్మార్వో ని కేటాయించండి

## దమ్మపేట బిజెపి పార్టీ డిమాండ్





**దమ్మపేట/జనవరి2(జర్నలిస్ట్ వార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో ఎమ్మార్వో కార్యాలయానికి ఎమ్మార్వో నీ కేటాయించాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగినది,చాలా కాలం నుంచి స్థానికంగా ఎమ్మార్వో అందుబాటులో లేకపోవడం వల్ల సామాన్య ప్రజలకు,రైతులకు ఇబ్బందిగా ఉన్నదనీ,ప్రస్తుతం తహసిల్దార్ లేక చాలా రోజులు అవుతుంది,ఇక్కడ పని చేస్తున్న ఎంఆర్ ఓ లు వచ్చిన కొన్ని రోజులకే మారుతూ ఉండడం లేదా వేరే దగ్గరకు బదిలీ అవడం అలవాటు గా మారింది,ముగ్గురు మంత్రులు ఉన్న ఉమ్మడి జిల్లాలలో ఇలాంటి పరిస్థితి ఏంటి అని ప్రజలు అనుకుంటున్నారు, తక్షణమే ఉన్నత స్థాయి అధికారులు మరియు మంత్రులు పట్టించుకొని పూర్తి స్థాయిలోఎంఆర్ ఓ ఉండేలా కేటాయించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుంది అని తెలిపారు,ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు చేరువలో యూరియా

## ధర్మసాగర్ మండలంలో నాలుగు కేంద్రాల్లో సరఫరా

## వంద మెట్రిక్ టన్నుల నిల్వలు కొరత లేదని స్పష్టం





**హనుమకొండ బ్యూరో/ధర్మసాగర్ జనవరి 2 (జర్నలిస్ట్ వార్త)**ధర్మసాగర్ మండల రైతులకు యూరియా ఎరువులు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు. సహకార సంఘం ధర్మసాగర్, ధర్మాపురం కేంద్రాలతో పాటు నారాయణగిరి, పెద్ద పెండ్యాల కేంద్రాల్లో యూరియా సరఫరా కొనసాగుతుందని వెల్లడించారు.ఇకపై రైతులు మండల కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని, సమీపంలోని పంపిణీ కేంద్రాల ద్వారానే యూరియా అందజేస్తామని తెలిపారు. ప్రస్తుతం మండలంలో వంద మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, అవసరానికి అనుగుణంగా క్రమం తప్పకుండా సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.భూమి పట్టా పాస్ పుస్తకంలో నమోదు అయిన సాగు విస్తీర్ణం మేరకే యూరియా పంపిణీ జరుగుతుందని తెలిపారు. రైతులు తప్పనిసరిగా భూమి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ గుర్తింపు కార్డు జిరాక్స్లతో సంబంధిత పంపిణీ కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.రైతు నమోదు చేయించుకోని వారు తమ పరిధిలోని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని, లేకపోతే సమీపంలోని ప్రజాసేవ కేంద్రాల్లో కూడా రైతు నమోదు చేసుకునే సౌకర్యం ఉందని మండల వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు.

# ఉచిత నట్టల నివారణ మందులను వినియోగించుకోవాలి

### - సర్పంచ్ పెదగోని నాగరాజు



**రాయపర్తి/జనవరి 2(జర్నలిస్ట్ వార్త):**
ఉచిత నట్టల నివారణ మందులను గొల్ల,కురుమలు వినియోగించుకోవాలని సర్పంచ్ పెదగోని నాగరాజు అన్నారు. మండలంలోని మొరిపిరాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత నట్టల నివారణ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమల కుటుంబాలు జీవాలపై ఆధారపడి జీవిస్తారని అన్నారు.నట్టలు నివారణ మందులతో జీవాలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగాపంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందులను గొల్ల కురుమలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుక్కల మహేందర్,పశు వైద్య సహాయకులు వెంకటయ్య,గణేష్,గొల్ల కురుమలు వేల్పుల శ్రీనివామార్, బొమ్మరబోయిన మహేష్, ఏనుగు ఐలయ్య, ఏనుగు యాదయ్య, బొమ్మరబోయిన సోమయ్య, జోగు బుచ్చం, బుర్రి మల్లేశం, నాలీ వెంకన్న, వేల్పుల జంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జాఫర్గడ్ విద్యుత్ ఏఈ గా అదనపు బాధ్యతలు చేపట్టిన ఏఈ పగిడిముంతల శంకర్.

### ఏఈ సన్మానించిన విద్యుత్ ఉద్యోగులు



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి2 (జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని జాఫర్గడ్ మండ ల కేంద్రంలో టిజిఎన్పిడిసిఎల్ ఆపరేషన్ ఏఈ గా శుక్ర వారం ఏఈ పగిడి ముంతల శంకర్ అదనపు బాధ్యత లు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈ శంకర్ మాట్లాడు తూ ప్రస్తుతం స్టేషన్ ఘనపూర్ టౌన్ ఆపరేషన్ ఏఈ గా విధులు నిర్వహిస్తూ,ఈమధ్యకాలంలో బదిలీపై వెళ్లిన జాఫర్గడ్ ఆపరేషన్ ఏఈ కొండా విశ్వ సాహితీ స్థానంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో జాఫర్గడ్ ఆప రేషన్ ఏఈగా అదనపు భాధ్యతలు స్వీకరించానని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ సరఫరా అందించేందుకు,ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తూ,విద్యుత్ సిబ్బంది సహకారంతో కృషి చేస్తాన ని,విద్యుత్ వినియోగదారులకు సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమదృషికి తేవాలన్నారు.ఈ సంద ర్భంగా ఏఈ శంకర్ ను విద్యుత్ ఉద్యోగులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాఫర్గ డ్ సబ్ ఇంజనీర్ వరుణ్,డివిజన్ బీసీ అసోసియేషన్ నాయకులు అల్లం సదన్,వాసం శ్రీధర్, అసిస్టెంట్ లైన్మెన్ నక్క శ్రీను, ప్రభాకర్,సామాల అశోక్ తదితరు లు పాల్గొన్నారు.

# శ్రీపతిపెల్లి కొండాపూర్ సమ్మక్క జాతర చైర్మన్ గా పింగళి యోగానంద రెడ్డి. జాతర వైస్ చైర్మన్ గా రంగు రమేష్




**స్టేషన్ ఘన్ పూర్/జనవరి2 (జర్నలిస్ట్ వార్త) :** చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి కొండాపూర్ శ్రీ సమ్మక్క సారలమ్మ దేవస్థానం చైర్మన్ గా కొండాపూర్ నుండి పింగళి యోగానంద రెడ్డి ని, వైస్ చైర్మన్ గా శ్రీపతిపల్లి నుండి రంగు రమేష్ ని రెండు గ్రామాల పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ పింగళి యోగానం ద రెడ్డి, వైస్ చైర్మన్ రంగు రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగనే ఈ సంవత్సరం కూడా శ్రీపతిపెల్లి కొండాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర అందరి సహ కారంతో విజయవంతనికి కృషి చేస్తామని అన్నారు. రెండు గ్రామాల ప్రజలను కలుపుకుపోయి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తానని అన్నారు.తమను ఎన్నుకున్న గ్రామాల ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి2 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తాటికొండ గ్రామంలో సాయిరెడ్డి యాకయ్య ఇటీవల మృతి చెందడం జరిగింది. మృతు డు యాకయ్య కుమారుడు సాయి రెడ్డి మహేష్ తో 2014–15 సంవత్సరం పదవ తరగతి చదివిన తోటి క్లాస్మేట్ లు శుక్రవారం సాయిరెడ్డి మహేష్ వాళ్ళ నాన్న అకాల మరణానికి చింతిస్తూ కుటుంబాన్ని పరామర్శిం చి,సాయిరెడ్డి యాకయ్య కుటుంబానికి 10 వేల రూపా యలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్ తో పాటు తన తోటి చదివిన మిత్రులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన

# సర్పంచ్ సహేంద్రభిక్షపతి



**రాయపర్తి/జనవరి 2(జర్నలిస్ట్ వార్త):**
మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలను శుక్రవారం సర్పంచ్ గారే సహేంద్రబిక్షపతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చీరలతో మహిళల ఆత్మగౌరవం పెరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,వడ్డీలేని రుణాలను అందజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్,కారోబార్ మల్లయ్య,సీఏ లు పుష్ప,శ్రీలత, యాకయ్య,సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలు స్థావురాలపై పోలీసులు దాడులు



**తల్లాడ/జనవరి 2(జర్నలిస్ట్ వార్త):**మండలం లోపాత పినపాక గ్రామంలో కోడి పందాలు స్థావరాలపై పోలీసుల దాడులు చేసి 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఎస్ఐ వెంకటకృష్ణ మాట్లాడుతూ5 బైకులు,1500 రూపాయలు క్యాష్ ,రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్న ఎస్ఐ వెంకటకృష్ణమరియు తన సిబ్బంది తో గ్రామ శివారు లో కోడి పందెల స్థావరం పై దాడి దొరికాయి.కావున వీరి పై కేసు నమోదు చేయటం జరిగిందని అన్నారు

# శ్రీవారి దర్శనంలో వైరాఎమ్మెల్యే



**వైరా/జనవరి2(జర్నలిస్ట్ వార్త):**తిరుమల తిరుపతి దేవస్థానం నందు వెంకటేశ్వర స్వామి వారిని సతీసమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లలిత, కుమారుడు మాలోత్ విఘ్నేష్ నాయక్, కుమార్తె మాలోత్ గాయత్రి ఆ స్వామి వారిని దర్శించుకొని వైరా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని నియోజకవర్గ అభివృద్ధి పదంలో ముందుకు వెళ్లాలని ఆ భగవంతుని ప్రార్థించుకున్నారు. వైరా నియోజకవర్గ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ద

# బాధిత కుటుంబాలను ఎల్లవేళలా ఆదుకుంటాం.

### నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా



**స్టేషన్ ఘన్ పూర్/జనవరి2 (జర్నలిస్ట్ వార్త) :** బాధిత కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అండగా నిలబడుతామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరా అన్నారు .స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన సింగపురం భాస్కర్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని శుక్రవారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అధైర్యపడొద్దని అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పి50కిలోల బియ్యాన్ని కార్యకర్తలతో అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగపురం ప్రతీష్, అభి లాష్, ప్రవీణ్ కిట్టు,బాబు, అరవింద్, ప్రశాంత్, సింగపు రం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది అసత్య ఆరోపణలు మానుకో

**-ఎమ్మెల్యే దొంతిపై దుష్ప్రచారం తగదు -కమీషన్లు తీసుకునే సంస్కృతి మీది- బహిరంగ విచారణకు సిద్ధం**

**మాజీ ఎమ్మెల్యే పెద్దిపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



**నర్సంపేట జనవరి 2 (జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై , కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని టీ పిసిసి సభ్యుడు పెండెం రామానంద్ ఆగ్రహం వ్యక్తంచేశారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ నాయకులపై, ఎమ్మెల్యే పై పలు రకాల నిరాధారమైన ప్రకటనలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే తీరును ఎండగట్టారు. మీ ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు.మచ్చలేని నాయకుడు దొంతి మాధవరెడ్డి పై కమీషన్ల ముద్రవేయడం తగదన్నారు. శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన 25వ వార్డులో దాదాపు 50 లక్షల రూపాయలతో చేపట్టుతున్న సీసీ రోడ్డు, సైడ్ కాలువల నిర్మాణ పనులను ప్రారంభించిన సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ, ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకోవాలని ఎమ్మెల్యే దొంతిపై దుష్ప్రచారం తగదని, కమిషన్లు తీసుకుని సంస్కృతి మీదని బహిరంగ విచారణకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు, నర్సంపేట నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి పనులను మరిచి కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికే ప్రస్తుత ఎమ్మెల్యే ప్రజా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే పెద్ది అసత్య ఆరోపణలు చేయడం జరుగుతుందని అన్నారు. దానికి ఉదాహరణ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా స్వయంగా వారి చేతుల మీదుగా రూ..608 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకొని పనులు ప్రారంభించుకున్న విషయాన్ని ప్రతిపక్ష నాయకుడికి గుర్తు చేయడం జరుగుతుందని, అదే విధంగా దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యే ఎన్నికైన వెంటనే నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు అందించి నేడు దాదాపు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు, నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు ఎమ్మెల్యే దొంతి సహకారంతో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కాలేజ్ నిర్మాణం కొరకు 150 కోట్లు, నర్సింగ్ కాలేజ్ నిర్మాణం కొరకు 25 కోట్లు, 40 కోట్లతో పంచాయతీరాజ్ శాఖ నుండి అన్ని మండలాల్లో బీటీ రోడ్ల నిర్మాణాలు, ఆర్ అండ్ బి శాఖ నుండి 12,85 కోట్లతో జల్లి నుండి లింగగిరి వరకు, 17 కోట్లతో చెన్నారావుపేట నుండి కేసముద్రం వరకు, 16 కోట్లతో నెక్కొండ నుండి సంగెం వరకు డబల్ రోడ్ల నిర్మాణం, నర్సంపేట నుండి వరంగల్ వరకు ఫోర్ లైన్ రోడ్, అదే విధంగా నియోజకవర్గంలో అనేక డబుల్ రోడ్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా 15 కోట్లతో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్డు మరియు సైడ్ కాలువల నిర్మాణాలు చేపడుతున్నామని, నేడు నర్సంపేట మున్సిపాలిటీలో 30కోట్లతో నిధులతో సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణాలు చేస్తున్నామన్నారు, అదేవిధంగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట మున్సిపాలిటీ కొరకు ప్రత్యేకంగా 40 కోట్ల నిధులు మంజూరు కోరగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని మరో మారు మాజీ ఎమ్మెల్యే పెద్దికి గుర్తు చేయడం జరుగుతుందని అన్నారు, నర్సంపేటలో ఇటీవల జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభలో వివిధ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నియోజకవర్గానికి అదనంగా 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కోరగా ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హామీని ప్రతిపక్ష నాయకుడు మరిచిపోవద్దు అని అన్నారు నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలనే గొప్ప సంకల్పంతో పనిచేస్తున్న శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు, అనేక హామీలతో పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నియోజకవర్గానికి తీసుకురాని పెద్ది, ఎమ్మెల్యే దొంతి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కమిషన్లు దళిత బంధు పథకంలో కమిషన్లు, బీసీ బందు కమిషన్లు, మైనార్టీ బందు కమిషన్లు, అక్రమ భూదందాల్లో కమిషన్లు, అక్రమ మొరం దందాలల్లో కమిషన్లు, తీసుకున్న మీరా మా నాయకుడు గురించి మాట్లాడేది, దాతలు పేద ప్రజలకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాన్ని అక్రమంగా మీ సొంత నాయకుల పేర్లపై చేసుకొని అమ్ముకున్న విషయాన్ని మర్చిపోయి కమిషన్లు తీసుకునే సంస్కృతిపై ఇకపై మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని పెండెం రామానంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్. మాజీ మార్కెట్ చైర్మన్ యాకోబ్ రెడ్డి. సీనియర్ నాయకులు కాట ప్రభాకర్. నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల సందీప్. నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి. పంబి వంశీ. ఎలకంటి విజయ్ కుమార్. మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న. కీసరి వెంకటేశ్వర్లు. చింతల కార్తీక్ రెడ్డి. మెరుగు కిరణ్. భూక్య గణేష్. ఐఎంఏ ప్రెసిడెంట్. డాక్టర్. జయుడు డాక్టర్ పి గోపాల్. తదితరులు పాల్గొన్నారు

# అవసరానికి తగినంత యూరియా పంపిణీ

## రైతులు ఆందోళన చెందొద్దు

**- జిల్లా కలెక్టర్ సత్య శారద**




**నర్సంపేట/జనవరి2 (జర్నలిస్ట్ వార్త):**అవసరానికి తగినంత యూరియా పంపిణీ రైతులు ఆందోళన చెందొద్దు అన్న జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఉదయం నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ ఎరువుల పంపిణీ కేంద్రాన్ని, అలాగే చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలోని ఎరువుల పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సొసైటీలో యూరియా నిల్వలు, యూరియా టోకెన్ల పంపిణీ విధానం, రైతులకు ఎరువుల పంపిణీ జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. అక్కడున్న రైతులతో నేరుగా మాట్లాడారు.యూరియా పంపిణీ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు సౌకర్యంగా యూరియా పొందేందుకు ఎక్కువ సంఖ్యలో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి రైతు తన పంట విస్తీర్ణం ఆధారంగా మాత్రమే ఎకరానికి ఒక్క బ్యాగ్ యూరియా తీసుకోవాలని తెలిపారు. నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 430 బస్తాలు, రామవరం గ్రామంలో 420 బస్తాలు, బంజీపేట్‌లో 170 బస్తాలు, చెంద్రాయపల్లిలో 170 బస్తాలు, జగన్నాథపల్లిలో 80 బస్తాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో 444 బస్తాలు, జల్లి గ్రామంలో 444 బస్తాలు, అక్కలచెడ్ గ్రామంలో 444 బస్తాల యూరియా పంపిణీ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.గోడౌన్‌లో ప్రస్తుతం 5,500 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, అర్హులైన ప్రతి రైతుకు యూరియా అందేలా పంపిణీ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోడ్డుప్రమాదం

**ప్రైవేట్ కళాశాల బస్ బోల్తా, పలువురు విద్యార్థులకు గాయాలు**







**భద్రాద్రి కొత్తగూడెం/జనవరి2(జర్నలిస్ట్ వార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కాలేజీ విద్యార్థులతో వెళ్తున్న బస్సు అదుపు తప్పి బోల్తా పడటంతో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఇద్దరు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రమ్మ తల్లి గుడి వద్ద కేఎల్ఆర్ కాలేజీకి చెందిన బస్సు శుక్రవారం ఉదయం ప్రమాదానికి గురైంది. మణుగూరు నుంచి పాల్వంచకు వెళ్తున్న సమయంలో బస్సు ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా పడింది.ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 60 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిసింది. బస్సు బోల్తా పడటంతో పలువురు విద్యార్థులు బస్సు కింద ఇరుక్కుపోయారు. స్థానికులు మరియు అటుగా వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వెంటనే సహాయక చర్యలు చేపట్టి విద్యార్థులను బయటకు తీసి అంబులెన్సుల ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మెడిటేషన్ పై సర్టిఫికేట్ కోర్సు ప్రారంభం

**- ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్**




**నర్సంపేట జనవరి 2 (జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట లో విద్యార్థుల మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెంపొందించడం కోసం ప్రత్యేకంగా “మెడిటేషన్ (ధ్యానం) సర్టిఫికేట్ కోర్సు“ను ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, కోర్సు కో-ఆర్డినేటర్ కమలాకర్ మరియు అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ జనవరి 2-31 వరకు నిర్వహించనున్న 30 రోజుల కోర్సు వివరాలను వెల్లడించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారు. వారిలో మానసిక ప్రశాంతతను నింపి, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవాటు చేయడానికి ఈ ధ్యాన కోర్సు ఎంతగానో దోహదపడుతుంది. అందుకే కోర్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాం. విద్యార్థులే కాకుండా ఆసక్తి గల వారు ఎవరైనా ఇందులో చేరి తమ అంతర్గత శక్తిని పెంపొందించుకోవచ్చు అని నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత కరువైంది. ఆధునిక మానవుడు భౌతిక సుఖాల కోసం పరిగెడుతూ, మానసిక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఒత్తిడి, ఆందోళనలను తగ్గించి, మనస్సును నియంత్రణలో ఉంచే ఒక అద్భుతమైన సాధనమే ధ్యానం అని తెలిపారు.కమలాకర్ కోర్సు కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ ధ్యానం అనేది కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదు, అది ఒక సంపూర్ణ జీవన విధానం. ఈ కోర్సు ద్వారా ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు ధ్యాన పద్ధతులను నేర్పించడం జరుగుతుంది.ధ్యానం అంటే కేవలం కళ్ళు మూసుకుని కూర్చోవడం కాదు. చెదరిపోతున్న ఆలోచనలను ఏకోన్ముఖం చేసి, వర్తమాన క్షణంలో జీవించడమే ధ్యానం. ఇది మనస్సును నిర్మలంగా ఉంచి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది.ఇటువంటి కోర్సులు యువతను వ్యసనాలకు దూరంగా ఉంచి, క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దుతాయి అని పేర్కొన్నారు .అకడమిక్ కో-ఆర్డినేటర్డాక్టర్ కందాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సర్టిఫికేట్ కోర్సు యొక్క సిలబస్‌ను శాస్త్రీయ దృక్పథంతో రూపొందించాం. మానసిక విజ్ఞాన శాస్త్రం, పురాతన ధ్యాన పద్ధతుల సమ్మేళనంగా ఈ కోర్సు ఉంటుంది. అకడమిక్ పరంగా విద్యార్థులకు ఉపయోగకరంగాను వారి వ్యక్తిత్వ వికాసానికి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది అని తెలిపారు. స్టాఫ్ సెక్రెటరీ ఎమ్ ఎమ్ కే రహీముద్దీన్ మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల మెదడులో ఒత్తిడిని కలిగించే హార్మోన్లను తగ్గిస్తుంది.ఏకాగ్రతను పెంచి, జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుంది.రక్తపోటును నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో నిద్రలేమి సమస్యను తొలగించడంలో ధ్యానం కీలక పాత్ర పోషిస్తుంది, ప్రతికూల భావాలను తగ్గిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్, సీనియర్ ఫ్యాక్టరీ డాక్టర్ ఎం.సోమయ్య తమ యొక్క యోగా అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ సమ్మక్క జాతరకు మొదలైన ఏర్పాట్లు

**ముమ్మరంగా సాగుతున్న జాతర పనులు**






**భీమదేవరపల్లి/జనవరి2 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతం కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. గత మూడు రోజులుగా జాతర ప్రాంగణాన్ని గ్రామ పంచాయతి సిబ్బంది శుభ్రం చేస్తున్నారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి గద్దెల చుట్టూ చెట్ల పొదలు తొలగించడంతో పాటు భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, క్యూలైన్లలో ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశారు. జాతరకు విచ్చేసే భక్తులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రజల సుఖ సంతోషాలు కలుగాలని సర్పంచ్ ప్రమోద్ రెడ్డి ఆకాంక్షించారు. సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో ప్రజా సేవలో మరింత ఉత్సాహంగా పనిచేసి ముల్కనూర్ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు.




# చెడు అలవాట్ల బారిన యువత

**విఫల జీవితానికి దారితీస్తున్న వ్యసనాలు**




**హైదరాబాద్ డెస్క్/జనవరి2(జర్నలిస్ట్ వార్త):** దేశ భవిష్యత్‌కు ఆధారస్తంభాలైన యువత నేడు చెడు అలవాట్లకు బానిసలై తమ జీవితాలను తామే అంధకారంలోకి నెట్టుకుంటోంది. చదువు, ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు, సమాజ సేవ వంటి లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన యువత మద్యం, మత్తు పదార్థాలు, జూదం వంటి చెడు అలవాట్లకు అలవాటు పడి జీవితంలో విఫలమవుతోంది. క్షణిక ఆనందం కోసం మొదలైన ఈ వ్యసనాలు క్రమంగా యువతను బానిసలుగా మార్చి వారి భవిష్యత్‌ను నాశనం చేస్తున్నాయి.చెడు అలవాట్లు ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, ఆలోచనా శక్తిని కూడా తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. శరీరం బలహీనమవడంతో పాటు మానసిక స్థైర్యం కోల్పోతున్నారు. ఫలితంగా యువత చదువుపై దృష్టి కోల్పోతోంది. పరీక్షల్లో వరుస వైఫల్యాలు ఎదురవడం, కళాశాల చదువులు మధ్యలోనే వదిలేయడం, పోటీ పరీక్షలపై ఆసక్తి తగ్గడం వంటి పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయి. చదువులో విఫలమైన యువత ఉద్యోగ రంగంలోనూ అవకాశాలు కోల్పోయి నిరుద్యోగ జీవితం వైపు నడుస్తోంది.ఉద్యోగం లేకపోవడం, ఆదాయం లేకపోవడం చెడు అలవాట్లను మరింత బలపరుస్తోంది. అప్పులు పెరుగుతాయి, కుటుంబాల్లో ఆర్థిక సంక్షోభం తలెత్తుతుంది. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు చెదిరిపోతాయి. కుటుంబ సభ్యుల మధ్య నిత్య కలహాలు చోటుచేసుకుంటాయి. సమాజంలో గౌరవం కోల్పోయిన యువత క్రమంగా ఒంటరితనానికి లోనై మానసికంగా పూర్తిగా విఫల స్థితికి చేరుకుంటోంది.చెడు అలవాట్లు కొందరిని నేర మార్గాల వైపు నడిపిస్తున్నాయి. చిన్న తప్పిదాలు క్రమంగా పెద్ద నేరాలుగా మారి జీవితాన్ని శాశ్వతంగా నాశనం చేస్తున్నాయి. ఒకప్పుడు కుటుంబానికి ఆశగా ఉన్న యువకుడు, సమాజానికి భయంగా మారడం బాధాకర వాస్తవం. మంచి మార్గంలో ఎదగాల్సిన యువత ఇలా విఫల జీవితానికి బలికావడం దేశ భవిష్యత్‌కే ముప్పుగా మారుతోంది.ఈ పరిస్థితికి యువత మాత్రమే కాదు, కుటుంబం, సమాజం కూడా బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర పర్యవేక్షణ వహించాలి. గురువులు చదువుతో పాటు మంచి విలువలు నేర్పాలి. సమాజం యువతను తప్పుబట్టడమే కాకుండా సరైన దారిలో నడిపించే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ముఖ్యంగా యువత చెడు అలవాట్లను విడనాడి క్రమశిక్షణతో జీవించాల్సిన అవసరం ఉంది.మొత్తంగా చెప్పాలంటే, చెడు అలవాట్లు యువతను నెమ్మదిగా విఫల జీవితానికి నెట్టేస్తున్నాయి. ఇప్పటికైనా యువత మేలుకోకపోతే రేపటి తరానికి మిగిలేది పశ్చాత్తాపమే. యువత మేలుకుంటేనే కుటుంబం నిలబడుతుందిడ కుటుంబం నిలబడితేనే సమాజం ముందుకు సాగుతుంది .అదే దేశానికి నిజమైన భవిష్యత్.

## ముల్కనూర్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

### హోటళ్లు, కిరాణా దుకాణాలలో తనిఖీలు



**భీమదేవరపల్లి/జనవరి2 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణా దుకాణాలు, షాపింగ్ మాళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ, ఆహార పదార్థాల తయారీ నుంచి విక్రయం వరకు ప్రతి దశలో పరిశుభ్రత పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా బిర్యానీతో పాటు ఇతర మాంసాహార పదార్థాల తయారీలో అనుమతించని రంగులు, రసాయనాలు వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కిరాణా దుకాణాల్లో గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీల్లో భాగంగా పలు హోటళ్ల నుంచి వివిధ రకాల ఆహార నమూనాలను పరీక్షల నిమిత్తం సేకరించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## అనుమతులు లేకుండా అక్రమంగా చెట్లు కోయించారని వాట్సాప్ లో ప్రచారం...







**వర్ధన్నపేట/జనవరి2(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో వేణుగోపాల స్వామి గుడి ప్రక్కన శ్రీ విష్ణువు దేవాలయ ఆవరణంలో ఉన్నటువంటి పెద్ద వేప చెట్టు ఒకటి దురుశన చెట్టు ఒకటి దేవాదాయ అధికారుల ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చెట్లు కోయించారంటు. నల్లబెల్లి గ్రామంలో ని ప్రాంతాలు వాట్సాప్ లో ప్రచారం జోరుగా జరుగుతుంది. శుక్రవారం గ్రామ సర్పంచ్ భర్త జక్కి శ్రీకాంత్, గుండ్ల పెల్లి యాదగిరి లు చట్టాన్ని తమ చేతిలో తీసుకొని వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ఈ విషయంపై దేవాదాయ శాఖ అధికారులు స్పందించి చట్టపలమైన చర్యలు తీసుకొని నల్ల బెల్లి గ్రామపంచాయతీ 4వ వార్డ్ మెంబర్‌గోలి సుధాకర్ మాదిగ డిమాండ్ చేశారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలంటే చెట్లను అమ్ముకోవడం కాదుఅని. నల్లబెల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్ అన్నారు. ఎండోమెంట్ సంబంధించిన భూములో చెట్లు అమ్ముకోవడానికి గ్రామంలో ఎవరికి హక్కు లేదు. అని సోషియల్ మీడియాలో పోస్టులు చక్కర్లు కొడుతునాయి . ఈ విషయంపై పూర్తి క్లారిటీ రావాలంటే సంబంధిత అధికారులు వచ్చి విచారణ జరిపి గ్రామస్తులకు స్పష్టత ఇస్తారో లేదో వేచి చూడాల్సిందేమారి.



# ప్రభుత్వ లక్ష్యంతో ముందుకు సాగాలి..

## .ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన సంవత్సర వేడుకలు :సూపర్డెంట్ నరసింహ స్వామి.

**వర్ధన్నపేట/జనవరి2(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో శుక్రవారం నూతన సంవత్సర కేక్ కట్ చేసి స్వీట్ మితాయి పంపిణీ చేశారు. అనంతరం సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. రాష్ట్రంలోని వర్ధన్నపేట ప్రభుత్వాసుపత్రిని ఆదర్శవంతంగా ఉండేందుకు సమన్వయంతో విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త ఆశలతో చిగురించి ఉన్నత లక్ష్యం చేరేందుకు సామర్థ్యాన్ని మించిన కష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ప్రతినెల 200 పైచిలుకు డెలివరీలు చేసిన ఘనత మన ప్రభుత్వ ఆసుపత్రికి ఉందన్నారు. సరిపడ గైనకాలజిస్ట్ డాక్టర్లు అతి త్వరలోనే వస్తారని,మళ్లీ పూర్వ వైభవం తీసుకువస్తామని ఆకాంక్షించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరు కలిసి 2026లో మంచిగా పనిచేసి అధికారుల మనలను పొంది. వర్ధన్నపేట హాస్పటల్ కు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్‌భరత్, డాక్టర్ శివశంకర్, డాక్టర్ రాజకుమార్, డిసిహెచ్ స్టాఫ్ యు. డి. సి. నదిమ్, ఏవో గోవర్ధన్ ఉషారాణి శ్రీనివాస్ నర్సింగ్ సూపర్డెంట్ ఫ్లోరస్. హెడ్నెస్ మీరీయా వరంగల్ జిల్లా టి ఎన్ జి ఓ ఎస్ సంఘం వైస్ ప్రెసిడెంట్ సునీత, వరంగల్ జిల్లా క్లాస్ ఫోర్త్ సంఘం ప్రెసిడెంట్ ఎం సాంబయ్య స్టాఫ్ నర్స్ సుభద్ర ఆరాధ్య విజయ అరుణ సంధ్య రెహానా సునంద, ఎండి సలీం శంకర్ విజయ అండ్ పారామెడికల్ శానిటేషన్ స్టాఫ్ కొండేటి. మధు లక్ష్మణ్ వారి యొక్క మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.















## ముఖ్యమంత్రికి డబ్బా కొట్టాలా?

### స్పీకర్ తీరుపై జగదీశ్ రెడ్డి అసహనం

హైదరాబాద్**జనవరి2 (జర్నలిస్ట్ వార్త):**



అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలు ఇవ్వలేకపోయిందని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. ఈ అంశంపై సీఎం మాట్లాడిన తర్వాత మాట్లాడేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వలేదు. బీఆర్ఎస్ సభ్యులు ముఖ్యమంత్రిని దూషిస్తున్నారని, ముఖ్యమంత్రిని దూషిస్తానంటే మైక్ ఇవ్వనని స్పీకర్ చెప్పారు. దాంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తానంటే మైక్ ఇవ్వనన్న స్పీకర్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి తప్పుపట్టారు. ముఖ్యమంత్రిని విమర్శించకపోతే ప్రతిపక్షం ఎక్కడన్నా ముఖ్యమంత్రికి డబ్బా కొడుతదా..అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వకపోవడం ఏంటని నిలదీశారు. సభ్యులు ముఖ్యమంత్రిని పొగడడానికి సభకు వస్తారా..? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి మూసీ కంపును అంతా తీసుకొచ్చి తన నోటి ద్వారా అసెంబ్లీలో వదిలిండని విమర్శించారు. ప్రధానమైన ప్రతిపక్షంగా తాము ప్రజల తరుపున ప్రశ్నలు అడుగుతామని అన్నారు. పేద ప్రజల ఇళ్లు కూలకొడితే వాళ్లకు అండగా ఉంటామని చెప్పారు. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు దాడిచేసి, మాకు మైక్ ఇవ్వకుండా వేరే ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వడం ఏంటని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డిగారు, సునీతా లక్ష్మారెడ్డిగారు మూసీ ప్రస్తావన తీసుకురాగానే వారి మైక్ కట్ చేశారని చెప్పారు. స్పీకర్ వైఖరికి నిరసనగా తాము సభను బాయ్ కాట్ చేశామని తెలిపారు.

## గూడ్స్ వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

**ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు**

**వాహనసారథిలో చేరిన తెలంగాణ రాష్ట్రం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

హైదరాబాద్,**జనవరి2 (జర్నలిస్ట్ వార్త):**

తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్టకనేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు.

త్వరలో ఢిల్లీ మాదిరిగా ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రైవింగ్



స్కూల్స్‌పై కూడా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వాహన సారథిలో తెలంగాణ చేరలేదని చెప్పుకొచ్చారు. దేశంలో 29 రాష్ట్రాలు వాహన సారథిలో చేరితే తెలంగాణ మాత్రం చేరలేదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని వాహన సారథిలో చేర్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ.5 వేలు , హెవీ వాహనాలకు రూ.10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగు తున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీవల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు.